231) రామక్రియ/ కాపి

ప॥ శ్రీవేంకటేశ్వరుని సింగారము వర్ణించితే । యేవిధాన దలచినా యిన్నిటికి దగును ॥

చ॥ కరిరాజుగాచినచక్రముపట్టినహస్తము । కరితుండమని చెప్పగా నమరును ।
వరములిచ్చేయట్టివరదహస్తము కల్ప- । తరుశాఖ యని పోల్చదగు నీకును ॥

చ॥ జలధిబుట్టినపాంచజన్యహస్తము నీకు । జలధితరగ యని చాటవచ్చును ।
బలుఅకాళింగునితోకబట్టినకటిహస్తము । పొలుపై ఫణీంద్రుడని పొగడగదగును ॥

చ॥ నలినహస్తంబులనడుమనున్న నీయుర- । మలుమేలుమంగ కిర వనదగును ।
బలు శ్రీవేంకటగిరిపై నెలకొన్న నిన్ను- । నలరి శ్రీవేంకటేశు డనదగును ॥